23-4-56



తాము తీసే చిత్రాల ఆర్థిక విజయం గురించి ఆలోచించటం గురించి నామోషీ చెందేవారు కూడా ఎక్కడనా ఉండొచ్చు. మిగిలినవారిలో ఎక్కువమంది ఆర్థిక విజయం గురించి పై బుర్రతో ఆలోచిస్తారు. ప్రసాద్ విషయంలో ఈ ఆలోచన అడుగుబుర్రలో ఉంటుంది. జనాన్ని అందుకోవటం గురించి ఆయన చేసే ఆలోచన చాలావరకు అంతర్వాహినిగా ఉంటుంది. ఇందువల్ల ఎప్పుడనా ప్రసాద్ దర్శకత్వంలో హాస్యమూ, ఇతర రసాలూ "ఎగదొయ్యటం" జరగవచ్చు. ఈ ఒక్క లోపం విషయం శ్రద్ధవహించినట్టయితే ప్రసాద్ గారు డైరెక్టరుగా సమగ్ర ప్రతిభావంతుడనే చెప్పాలి. సినిమా టెక్నిక్‌ల పైనేగాక, చిత్రనిర్మాణానికి సంబంధించిన అన్ని శాఖల పైనా పర్యవేక్షణ చేయగల శక్తి, అనుభవమూ ఆయన కున్నాయి. అతి క్లిష్టమైన పరిస్థితులలో ఆయన తయారు చేసిన చిత్రాలుకూడా అఖండ విజయం సాధించటం జరిగింది. దీనికి "సంతానం" మించిన ఉదాహరణ బహుశా దొరకదు.

"ప్రసాద్ వారం" అని ఏర్పాటుచేసి ఆయన డైరెక్టు చేసిన చిత్రాలన్నీ ప్రదర్శించాలని ఒకరు సూచన చేశారు. ప్రసాద్ డైరెక్టు చేసిన చిత్రాలను అనేక సార్లు చూసి, ఆయన టేకింగ్‌లో లోతుపాతులు "స్టడీ" చేసినవాళ్ళు, స్వయంగా ఏమాత్రం ప్రతిభావంతులైనా, వెంటనే డైరెక్టర్లయి పోవచ్చు. ఇందులో అతిశయోక్తి ఏమీ లేదు.

* * *

కె. కామేశ్వరరావుగారి దర్శకత్వంతో సాహివారి "పెంకి పెళ్ళాం" షూటింగు వాహినీ స్టూడియోలో ఏప్రిల్ 1న ఆరంభమై ఒక సెట్టు వి... పని ముగిసింది. ఇందులో ఎన్. టి. రామారావు జూనియర్ శ్రీరంజని, రేలంగి, అమరనాథ్, రాజసులోచన, పి. హేమలత, రమణారెడ్డి, జోగారాజు మొదలైనవారు నటిస్తున్నారు. కామెరా "అన్నయ్య."

కథానిక

# "నలుడుగారి కూతురు"

ద్రోణంరాజు కృష్ణమోహన్

"జిలేబీలు ఎలా వున్నాయిరా వేణూ!" అరుగు మీద కూర్చుని సిగరెట్టు పొగ వదులుతూ నెమ్మదిగా అడిగాడు శర్మ.

"మహబాగా వున్నాయిరా! చాలా తియ్యగా వున్నాయి. హోటల్ జిలేబీలు వీటిముందు ఎంత?" పోల్చటంతో తన ప్రజ్ఞావిశేషాలు వెల్లడించాడు వేణు.

"బజ్జీలు?" వాటి విషయంకూడా సలహా కోరాడు శర్మ.

"అద్భుతం! ఒకప్పుడెప్పుడో మైసూరులో ఎక్కడో హోటల్‌లో తిన్నానంతే. మళ్ళా ఎక్కడా దొరకలేదు అటువంటి బజ్జీలు. బలేగా వున్నాయిరా! పైగా దానికి తగిన కమ్మని పచ్చడి. ఇంతకీ నీ అదృష్టం పండిందిలే. మంచి అత్తగారిని సంపాదించావ్. ఒక్కత్తే గారాబు కూతురు. కాకితో కబురంపితే ఇట్టేవచ్చి నెల్లాళ్లుండి పెడుతుంది. అసలు' యీ వూళ్లోనే వుద్యోగం అయితే యిహ లేనిదేముంది! కమ్మని భోజనం, ఫలహారాలు" మిత్రుడిని పొగిడాడు వేణు.

"ఒక ఏడాదిపాటు యీ వూరు ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటే కూతురుకు మంచి ట్రెయినింగు యిస్తుందిలే. నే మొదటినుంచీ కోరుకున్నదీ అదే. అమ్మాయి చదువుగురించి నేనంతగా పట్టించుకోలేదనుకో. ఇంటిపని, వంటపని బాగా నేర్పి తెలిస్తే చాలుననుకొన్నా."

"అయితే ఇంకేంరా? ఈ సంబంధానికి ఒప్పు. ఈ వూళ్లో వుద్యోగం చెయ్యి. మా ఆవిడకూడా ఇంటర్ పాసయింది. ఇష్టమయితే బి. ఏ.లో చేర్పించుకో" సలహా యిచ్చాడు.

"అయితే ఒప్పేసుకుంటాను. సరేగాని, ఆ అమ్మాయి తండ్రి ఎక్కడా కనిపించడేమిరా మధ్యాహ్నం భోజనాలయినప్పటినుంచి? ఎప్పుడూ మన చుట్టూ అంటిపెట్టుకు తిరుగుతూ సరదాగా కబుర్లు చెపుతూ యీ పెత్తండ్రే కనిపిస్తాడే!"

ఆ తండ్రి ఏదో వ్యవహారస్తుడుమల్లే వున్నది. డికెళ్ళాడో!"

'లక్షపనులుంటాయి వ్యవహారస్తునికి. అదుగో త్త్రీ వస్తోందిరోయ్!" ఎదురుగా హాల్లోంచి స్తున్న తల్లినిచూసి అన్నాడు.

"ఆవిడ అప్పుడే సెటిల్ చేసుకుని వుంటుంది" ణు తన నిశ్చితాభిప్రాయం వెల్లడించాడు.

"చప్పున ఒప్పుకోదురా! పైగా అసలే ఆ అమ్మాయి ఇంటర్ ప్యాసయిందా, అసలొప్పుకోదు. ఏదో మధ్యవర్తి మాట తీసివెయ్యలేక వచ్చింది గాని..."

"ఒరేయి బాబూ ఇలా రా లోపలికి" పిలిచింది కామాక్షమ్మ.

"ఏంవిటే అమ్మా!" శర్మ లోపలికెళ్ళాడు వెంట.

"నువ్వు ఏమయినా సరే, యీ సంబంధం స్తూకు తీరాలి." నిశ్చేష్టుడయ్యాడు శర్మ. అటు ంటి మాటలు తల్లినోట అంత ఆకస్మాత్తుగా వస్తాయని భావించలేదు.

"హుఁ...ఏం..." సిగ్గుతో నడిగాడు.

"ఏమీలేదు-గీమీలేదు, బంగారపు బొమ్మ. ని చూశావ్‌గదా! ఏ లోటూ లేదు, కావలసి త ఆస్తి. అన్నిటికంటె ముఖ్యంగా నాకు కావల సింది వంటపని ఇంటిపని చక్కబెట్టడం. ఇందాక మీరు వాళ్ళ యింట్లో తినివచ్చిన ఫలహారాలు ఎంత రుచిగా వున్నాయో చూశావా, ఎవరు చేశా రనుకున్నావ్?"

"ఆఁ...ఎ...వ...రు...?" తెల్లబోతూ అడిగాడు.

"ఆ పిల్ల."

"ఆఁ...ఆ అమ్మాయే! అయితే నీ యిష్టం."

చదువుకున్న కోడల్ని తెచ్చుకోడానికి ఒప్పు న్నందుకు పొంగిపోయాడు శర్మ.

"తప్పకుండా సెటిల్ చెయ్యాలి" హాల్లోకి సవేశిస్తూ అన్నాడు వేణు.

"ఇంతకూ ఆ అమ్మాయి చేసినట్లు నీకు ఎలా తెలుసు?" సందేహంకలిగి అడిగాడు శర్మ.

"ఇందాక నన్ను వాళ్ళింటికి తీసుకెళ్ళి వాళ్ళ అమ్మమ్మ చూపిస్తేనూ? పాపం ఆ అమ్మాయి కళ్లు ఎర్రబడి వున్నాయి. చెమటలు కారుతున్నాయి. చూశా వంటగదిలో పొయ్యిదగ్గర."

"నేనింకా ఆ అమ్మాయి తల్లి చేసిందనుకున్నా."

"సరేలే. ఆవిడకి అసలు కళ్లు సరిగా కనిపించవట. అంతా ఆ అమ్మమ్మ ట్రయినింగే మనుమరాలికి. ఆవిడ కూతురుదగ్గిరే వుంటుంది."

శర్మ హృదయం ఆనందంతో గంతులువేసింది. మిత్రుడు చాలా బాగా పనిపాటలు తెలిసిన విద్యావంతురాలయిన భార్యను పొందబోతున్నందుకు పొంగిపోతూ తన దురదృష్టాన్ని నిందించుకున్నాడు మనసులో వేణు.

"ఐతే నువ్వు వంటయింట్లో కెందుకెళ్లావ్?" మళ్ళీ ఒక చిన్న సందేహం శర్మకి.

"నే చెప్పలేదూ పిల్లకి బాగా పనిపాటలు తెలిస్తేనేగాని ఒప్పుకోనని. అందుకని ఆ అమ్మాయి చేత చేయించి నన్ను తీసుకెళ్ళి చూపించారు. ఒక్కనిముషం ఏదో వంటిల్లుచూసే నెపంతో అటు వెళ్ళి ఆ అమ్మాయిని చూసివచ్చా." ఇక ప్రశ్నలకి, సందేహాలకి వీలు లేకుండా చెప్పింది కామాక్షమ్మ.

* * *

పెళ్ళి సలక్షణంగా, వైభవంగా, దర్జాగా జరిగిపోయింది ఒక శుభముహూర్తాన. శర్మ గారాబు కోరికలు ముద్దుముచ్చట్లు అన్నీ తీర్చారు అత్త మామలు. సైకిలు, వాచి, రేడియో మూడూ లభించాయి. పిల్లకి పదిహేడేళ్ళు వెళ్ళడంచేతనైతేనేమి, కామాక్షమ్మకి త్వరగా కోడలు యింటికి రావాలన్న కోరిక పట్టశక్యం కాకుండా వున్నందుననేమి, జిలేబీలు, బజ్జీలు, పెళ్ళాంచేతితో చేయించుకుని, ముద్దుముద్దుగా నోట్లో ఆ అమ్మాయి చేతితోనే వేయించుకోవాలన్న తహతహ ఎక్కువయినందువల్లనేమి, పెళ్ళితోపాటే ఆ శాస్త్ర శుభ కార్యం కూడా జరిగిపోయింది. మరో నెల్లాళ్ళకి కాపరానికెళ్ళింది.

* * *

"అలా కాదమ్మా చెక్కు తియ్యాలి, అప్పుడు బాగుంటుంది?" బంగాళాదుంపలు చెక్కు తియ్య

కుండా వేపుడుకూర చేయడానికి సిద్ధమవుతున్న కోడల్ని చూసి అన్నది కామాక్షమ్మ తెల్లబోతూ.

"బూర్లెమూకుడు మీదవేస్తే అవి వూడి పోవూ?"

"అయ్యో!" నవ్వుతుంది. కోడల్ని పక్కకు తప్పుకోమని చేసి చూపించింది.

"అమ్మా అన్నం పెట్టు" గబగబ లోపలి కొచ్చాడు శర్మ. మాలతి సిగ్గుపడి లేచి నుంచుని తలవంచుకొంది. కామాక్షమ్మ వడ్డించింది.

"అబ్బ యీ పచ్చడి యిలా చేశావేమే. పప్పు పప్పులాగానే వున్నది" ప్రక్కకి తోసేశాడు కంది పచ్చడి.

"ఏమో...రా...సరిగా ... తోం...దర్లో" కోడలివంక అదోలా చూస్తూ సమర్థించింది.

"చారు" మాలతి చారు పోసింది. చప్పున పొయ్యడంతో శర్మ చేతిమీద పడి చుర్రుమంది. మాలతికి చచ్చేసిగ్గేసింది.

"అబ్బ!" భార్య మొహం చూశాడు ఎడం చేతితో కుడిచెయ్యిని రాచుకుంటూ. ప్యాంటుమీద కూడా చిందాయి. చూసుకున్నాడు. ఖరాబ్!

"నెమ్మదిగా వడ్డించాలమ్మా!" మాలతి సిగ్గుతో చరచరా లోపలికి పరుగెత్తింది.

"ఉప్పు చాలా చౌకగా దొరుకుతోంది. ఏవిటే అమ్మా, ఎప్పుడూ యిలా చెయ్యలేదు!" తల్లివంక చూస్తూ అన్నాడు. కామాక్షమ్మ తలుపు చాటున నుంచుని బిక్కచూపులుచూస్తున్న కోడలి వంక చూసింది నవ్వుతూ. శర్మకి అర్థమైంది కథంతా.

• • •

"తమలపాకులు లేవూ?" మంచంమీద మేను వాలుస్తూ అడిగాడు శర్మ. తెచ్చియిచ్చింది మాలతి. ప్రక్కనే నుంచుంది అతనివంక చిలిపిగా చూస్తూ.

"ఈనెలుతీసి చుట్టి నోట్లోపెట్టాలి."

"నాకివేమీ నేర్పలేదు కాలేజీలో" వేళాకోళంగా అన్నది.

"ఇటువంటివి కాలేజీలో నేర్పరు." పంతం నెగ్గించుకుంటూ అన్నాడు.

"పోనీ మీరేం నేర్చుకున్నారో చెప్పరాదూ కాలేజీలో." పరిహాసం.

"ప్రపంచంలోని సాహిత్యమంతా నా బుర్రలో వున్నది. ఇంటర్‌లోను, బి. ఏ.లోను కలిపి రెండు డ్రామాలే అయినా 129 పుస్తకాలు యితరత్రా చదివాను. బోలెడు వ్యాసాలు విమర్శలు పంపాను పత్రికలకి," సగర్వంగా చెప్పుతున్నాడు.

"మరి మీ పేరెక్కడా కనిపించలేదేమండీ?"

"తస్సాదియ్యా! ఆ పత్రికలవాళ్ళకి మన స్టాండర్డ్ అర్థమయితేనా?" విసుగ్గా అన్నాడు.

"త్రిప్పేశారా అన్నీ?"

"ఎవ్వే వాళ్ళకి తీరికెక్కడిది పాపం! స్టాంపులు పంపినా దిక్కూ మొక్కూ లేదు."

"తిరిగి రావడానికి కూడా నోచుకోలేదు" విచారం నటించింది మాలతి. ఛర్రుమంది శర్మకి.

"ఆఁ...మహా బాగాచేశావ్ వంట! చూశాగా! జిలేబీలు, బజ్జీలు చూసి వంట కూడా బాగా చేతవునేమో అనుకున్నా. నీ వాలకం చూస్తే అసలు అవి మాత్రం నువ్వు చేశావా,అని సందేహం కలుగుతోంది."

"పోనీ మీరు నేర్చుకోరాదూ" పకపకనవ్వింది.

"ఆఁ... నేనా... నేను?"

"ఏం? ఎందుకు నేర్చుకోకూడదూ? మా నాన్న చూడండి చక్కగా జిలేబీల్ను, బజ్జీలు ఎంత కమ్మగా చేశాడో. మా అమ్మకి అసలు సరిగా వంటకూడా చేతకాదు. కళ్లు సరిగా కనిపించవు. మా అమ్మమ్మ చేయాలి లేకపోతే, మా నాన్న చేయాలి..."

"ఏవిటి మాలతీ! మీ నాన్న చేశాడా బజ్జీలు, జిలేబీలు" వెలవెల బోయింది మొహం.

"అవును. మా నాన్నని రమ్మని వ్రాయనా?"

శర్మ కళ్ళకి గిరగిర తిరిగినట్లు కనిపించింది యిల్లంతా.

